

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

సోమవారం 09, జూన్ 2025 పేజీలు - 8


## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కని మర్యాదపూర్వకంగా కలసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. ఈ సందర్భంగా తుర్కపల్లి మండలం తిరుమలపూర్ గ్రామంలో నిర్వహించిన సుమారు 1500వందల కోట్ల రూపాయల నిధులతో శంకుస్థాపనలు, బహిరంగ సభకు ఆహ్వానం మేరకు విచ్చేసినందుకు శాలువ కప్పి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి విగ్రహం అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

### గిరిప్రదక్షిణలో పాల్గొన్న ప్రభుత్వ విప్

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : నారసింహుని జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకొని ఆదివారం శతఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వాతి నక్షత్రం సందర్భంగా ఈ వేడుకలో కుటుంబ సమేతంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహ మూర్తి, ఆలయ ఈవో, ఆలయ అధికారులు పాల్గొన్నారు. అనంతరం యాదగిరిగుట్ట ఆలయ కొండచుట్టు గిరిప్రదక్షిణ చేశారు. గిరిప్రక్షిణ చేస్తున్న భక్తుల

మిగతా 4లో





## బత్తుల యశోద జీవితం స్ఫూర్తి దాయకం

- నీతి నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం ఆమె జీవితం

- బత్తుల యశోద సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి



నూతనకల్, మేజర్‌న్యూస్ : బత్తుల యశోద జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో నిర్వహించిన సిపిఎం సీనియర్ నాయకురాలు బత్తుల యశోద సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనేక పోరాటాలకు, త్యాగాలకు నిలయమైన వెంకేపల్లి గ్రామంలో సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన బత్తుల యశోద తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసంపని చేసినగొప్ప నాయకురాలు అని అన్నారు. చదువు, సంధ్య లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు.ఎన్ని నిర్బంధాలు వచ్చిన, ఆటంకాలు వచ్చిన నికార్సైన కమ్యూనిస్టుగా జీవించారని అన్నారు. వెంకేపల్లి గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని గ్రామంలో ఎర్ర జెండాను నిలబెట్టడంలో బత్తుల, తొనుకనూరి, దూదిగాం కుటుంబాలు ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. పార్టీలో చీలికలు వచ్చినప్పుడు సైతం సిపిఎం వైపు నిలిచి పార్టీని కంటికి రెప్పలా కాపాడిన త్యాగశీలి బత్తుల యశోద అన్నారు. బత్తుల యశోద గ్రామ వార్డు నెంబర్ గా పనిచేసి గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘంలో, మహిళా సంఘంలో పనిచేసి వార్డు మెంబర్‌గా గెలిసి ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిందన్నారు. వారి పిల్లలకు ఆస్తులు ఇవ్వకపోయినా ఆశయాలను ఇచ్చారని అన్నారు. వారి పెద్ద కుమారుడు బత్తుల జనార్ధన్ పార్టీ నాయకుడిగా పనిచేస్తూ గ్రామంలో సిపిఎం పార్టీని నిలబెట్టడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. నీతి, నిజాయితీగా పనిచేస్తూ గ్రామంలో వచ్చినప్రజా సమస్యలను నిక్కచ్చిగా మాట్లాడి వాటిని సామరస్యంగా పరిష్కరించడంలో బత్తుల యశోద ఆమె భర్త కృషి మరువలేనిదని అన్నారు. ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈ రోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి నిలబడికడదాకా కమ్యూనిస్టు యోధుడుగా నిలబడిఆ గ్రామ ప్రజల మన్ననలను చూరగున్నమంచి వ్యక్తిత్వం కలిగిన గొప్ప నాయకురాలు యశోద అన్నారు. ఆమె ఆశయ సాధన కోసం నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఎర్ర జెండా వారసత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంతకుముందు బత్తుల యశోద చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సంతాప సభలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సిపిఎం గ్రామ కార్యదర్శి చూడి కృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సంస్మరణ సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎంవి రమణ, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెల్లి సైదులు, కోట గోపి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సిపిఎం సీనియర్ నాయకులు అబ్బగాని బిక్షం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మడ్డీ అంజిబాబు, సిపిఎం పార్టీ మద్దిరాల మండల కార్యదర్శి పోలోజు సైదులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ లు తో ఋకునూరి ఉప్పలయ్య, దూదిగాం ఎల్లయ్య, మహిళా సంఘం నాయకురాలు దూదిగాం మంగమ్మ, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు తొట్ల లింగయ్య, బొజ్జ శ్రీనివాస్, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల యశోద కుటుంబ సభ్యులు బత్తుల జనార్ధన్, బత్తుల సాయిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని గుండ్లోరి గూడెం గ్రామానికి చెందిన తాజా మాజీ ఉప సర్పంచ్ జంగిలి సాంబయ్య- సునీత దంపతుల ఏకైక కుమార్తె జంగిలి నికిత- అరుణ్ కుమార్ ల వివాహం ఆదివారం స్థానిక పిఆర్ఆర్ గార్డెన్ లో జరిగింది.ఇట్టి వివాహానికి జంగిలి సాంబయ్య ఆహ్వానం మేరకు మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ జడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మందుల సత్యం,సంయుక్త కార్యదర్శి మాదనబోయిన పరమేష్ యాదవ్ యాదవ్ ,సీనియర్ నాయకులు ఏడవల్లి సురేష్ కుమార్,బేరీ గురుపాదం,ఉజ్జ్వల రూరల్ డెవలపమెంట్ చైర్మన్ బొడ్డు నాగరాజు గౌడ్ ,సోషల్ మీడియా కన్వీనర్ బండారు శ్రీనివాస్, ధాం నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## బడిబాట కార్యక్రమానికి అపూర్వ స్పందన

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి అపూర్వ స్పందన లభిస్తుండటం ఆనందదాయకమని పిఎం శ్రీ జడ్‌పిహెచ్‌ఎస్ హెచ్‌ఎం బట్టు మధు అన్నారు. ఆదివారం పట్టణ పరిధిలోని పలు ప్రాంతాలలో ఉపాధ్యాయులతో కలసి బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన బాగుందని,తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తుండటం శుభపరిణామం అన్నారు. అనువజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను, అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు.పాఠశాలల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను పొందుపర్చిన కరపత్రాలను ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, రషీద్‌ఖాన్, శౌరి, నర్సింహారావు, జానయ్య పాల్గొన్నారు.

### ప్రమాణస్వీకారం చేసిన

### మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి

# హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు

### మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి



దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా రాజభవన్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మాలల ముద్దుబిడ్డ చెన్నూరు శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామికి నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం మాల మానాడు అధ్యక్షులు బోయిని చంద్రమౌళి హృదయపూ ర్వక హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ అదేవిధంగా దేవరకొండ నియోజకవర్గం మాల మహానాడు పక్షాన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రివర్గంలో చోటు కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్ర మార్కకి అదేవిధంగా రాష్ట్ర మంత్రివర్గానికి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలియజేసిన మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు



దేవరకొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌతమ బుద్ధుని ఆశయాల సాధకుడు జ్యోతిరావు పూలే అనుచరుడు బహుజన మేధావి అంబేద్కర్ రిస్ట్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏకుల రాజారావు- ఇన్యాసమ్మ దంపతుల కుమారుడు డాక్టర్ (మెడికల్ ఆఫీసర్) ప్రజ్ఞాసాధన - రవళి (పంచాయతీరాజ్ ఏఈ) వివాహం దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో బౌద్ధిస్ట్ ప్రముఖ అంబేద్కర్ వాది బహుజన మేధావి రేంజర్ల రాజేష్ చే బౌద్ధిస్ట్ మ్యారేజి నిర్వహించడం జరిగింది. వివాహ మహోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మాల మహానాడు జాతీయ, రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మేధావులు బహుజన సంఘ నాయకులు, ఉద్యోగస్తులు డాక్టర్లు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదెల మృతి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం కొత్తగూడెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో గేదెల మృతి పొలం యజమానితో పాటు విద్యుశాఖ అధికారుల నిర్లక్ష్యమేనని గ్రామస్తులు ఆరోపణ పాడి గేదెల మృతితో ఆవేదన చెందుతున్న యజమానులు.



## కారు ఢీకొని మహిళా మృతి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ షాబునగర్‌కు చెందిన పొట్లూరి అలివేలు తన తల్లి బొజ్జ యశోదతో కలిసి గుంటూరుకు వారి సొంత పని మీద వెళ్లి తిరిగి అదే రోజు సాయంత్రం 6 గంటలకు గుంటూరు నుండి మిర్యాలగూడకు లారీలో తిరిగి వస్తుండగా మార్గం మధ్యలో కిష్టాపురం గ్రామ శివారు లారీ డ్రైవర్ తన లారీని ఆపి బహిర్భూమికి వెళ్లగా అలివేలు తన తల్లి యశోదాలు మూత్ర విసర్జన కోసం లారీ దిగి రోడ్డు దాటి అనంతరం లారీ ఎక్కడం కోసం లారీ వద్దకు వస్తుండగా రాత్రి 10 గంటల సమయంలో గుంటూరు నుండి మిర్యాలగూడ వైపు వస్తున్న ఏపీ 07 డి 8989 కారు అతివేగంగా వచ్చిన కారు అలువేలును టక్కరి ఇవ్వగా బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మరణించినది. అలివేలు తల్లి బొజ్జ యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య తెలిపారు.

## విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలి

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు

### - ముగిసిన వేసవి డాన్స్ శిక్షణ శిబిరం

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడలో జవహర్ లాల్ బాలకేంద్రం ఏర్పాటుకు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలో రిషి డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 45 రోజులపాటు నిర్వహించిన సమ్మర్ డాన్స్ కోచింగ్ లో శిక్షణ పొందిన 30 మంది విద్యార్థులకు ప్రశంశ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న భరతనాట్యం, పేరిణి నృత్యలను కోదాడ రిషి డాన్స్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రదర్శనల్లో పాల్గొని కోదాడ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారని అందుకు ఎంతగానో కృషి చేస్తున్న డాన్స్ మాస్టర్ పేరిణి నాగేశ్వరరావును ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ సామినేని ప్రమీల, లేడీ డాన్స్ కోచర్‌లు ప్రవళిక, వర్షిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ ఈఆర్ఎస్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు సూర్యాపేట జిల్లా సీనియర్ మహిళల ,పురుషుల జట్లను ఎంపిక చేసినట్లు బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి తోట రంగారావు తెలిపారు. మొత్తం 25 మంది క్రీడాకారులు రాష్ట్ర పోటీలకు వివిధ విభాగాల నుండి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచింగ్‌లు ఖాజా, పజిల్ నిసార్ ఖాజజలీల్, క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ వేడుకల్లో పాల్గొన్న యెల్లంల సంజీవ రెడ్డి

భువనగిరి, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండల పరిధిలోని నాంచారిపేట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు పోతాగాని శివ గౌడ్ కుమారుని నామకరణ వేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాంచారిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కోటగడ్డ పోచమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణానికి భూమి పూజ

భువనగిరి, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ఆజాద్ రోడ్‌లో గల అతి పురాతన దేవాలయమైన కోట గడ్డ పోచమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణం కోసం ఆదివారం భూమి పూజ చేశారు. ఈనెల 15న పునర్నిర్మాణ కమిటీ సమావేశం నిర్వహించి దాతల సహాయంతో దేవాలయం నిర్మించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు దొంత లక్ష్మణ్ తాడూరు చంద్రయ్య, తాడూరి కిష్టయ్య, కైరంకొండ వెంకటేష్, వెల్దుర్తి రఘునాథ్, కొల్లోజు సతీష్, మల్యాల వేణుమాధవ్, వంగరి లక్ష్మీనారాయణ, తాడూరి నరసింహ, తాడూరి బిక్షపతి, వడిచర్ల కృష్ణ, తాడూరి మల్లేష్, భాస్కర్, తాడూరి రాజ్ కుమార్, చినిగారి బలరాం, తాడూరి ఆంజనేయులు, ఉడుత ఆగ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగమే నేటి ఫలాలు

### - వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

### సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ

భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎందరో కమ్యూనిస్టుల త్యాగ ఫలితంగానే వచ్చిన ఫలాలు నేడు ప్రజలు అనుభవిస్తున్నారని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లామని సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తెలిపారు. ఆదివారం సిపిఎం మాజీ పట్టణ కార్యదర్శి కామ్రేడ్ కొలుపుల మల్లేశం 35 వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని హనుమాన్ వాడలో ఉన్న ఆయన స్తూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కోసం కమ్యూనిస్టులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని తెలిపారు. ఆ పోరాటాల జండాలు నేటి యువత భుజాన మోయాలని కోరారు. కమ్యూనిస్టులు చేసిన పోరాట ఫలితంగానే విద్య వైద్యము, ఆరోగ్యం, సంక్షేమ పథకాలు ప్రజలవంతకు వచ్చాయన్నారు. వ్యక్తిగత అభివృద్ధి కోసం కాకుండా సమాజాభివృద్ధి కోసం కమ్యూనిస్టులు పనిచేస్తారని తెలిపారు. భువనగిరి పట్టణంలో సిపిఎం, ప్రజా సంఘాలు ఏర్పాటులో ఆయన పాత్ర అమోఘమైనదన్నారు. కొలుపుల మల్లేశం మతము, కులము అతీతంగా ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. అంటరానితనం వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు గార్లపాటి జగ్గయ్య నగర్‌లోని స్థలంలో ఎర్రజెండాలు పాతి పేదలకు ఇండ్ల స్థలాలు ఇప్పించారన్నారు. అతను అమరుడై 35 సంవత్సరాలు అవుతున్న నేటికీ ప్రజలలో ఆయన చిరస్మరణీయుడుగా నిలిచారన్నారు. ప్రజల అభివృద్ధి కోసం మనమంతా నిరంతరం పని చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, పట్టణ కమిటీ సభ్యులు బర్ల వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు నాయకులు పడగెం కిషన్, వల్దాస్ అంజయ్య, ఆరే విజయ్, నరాల నరసింహ, తంబు వంశీ, అజయ్ సింగ్, బండి చందు పాల్గొన్నారు.

## స్వాతి నక్షత్ర శుభ సందర్భంగా గరుకు స్తంభము శంకుస్థాపన



భువనగిరి, మేజర్‌న్యూస్ : వాసవి క్లబ్ యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్ గోశాల వద్ద స్వాతి నక్షత్ర శుభ సందర్భంగా " గరుకు స్తంభము" ఆలయ పూజారి తివారి ఆధ్వర్యంలో ప్రతిష్టాపన జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ దిడ్డి సత్యం గురుస్వామి, ట్రెజరర్ శ్యాంసుందర్, ఘటాన్ని క్లబ్ అధ్యక్షుడు జీడిగం లక్ష్మయ్య ,సెక్రెటరీ సుగ్గుల చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ పద్మాల ప్రభాకర్, ట్రెజరర్ కొడితాల కరుణాసాగర్ ,జోన్ చైర్మన్ పోకల సోమన్న సభ్యులు జిల్లా విద్యాసాగర్ పబ్బా వెంకటపతి రాజు సముద్రాల వివేక్ కొడితల నాగరాజు రెడ్ క్రాస్ డైరెక్టర్ కుకుటప్ చంద్రశేఖర్ ఆర్ఎస్ గార్లపాటి నాగరాజు తన్నీరు శ్రీనివాస్ గోశాల ఇన్చార్జ్ నరసింహ తదితరులు పాల్గొని కార్యక్రమము దిగ్విజయంగా జరిగినది.

# శాస్త్రీయ దృక్పథం పెంపొందే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు చేయాలి

## - డా॥ మువ్వా రామారావు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : దేశం సాంకేతికంగా అభివృద్ధి చెంది ప్రపంచ దేశాలతో పోటీపడాలి అంటే విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంపొందించే విధంగా పాఠ్యాంశాల్లో మార్పులు తేవాలని జన విజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ మువ్వా రామారావు అన్నారు. ఆదివారం స్థానిక మిర్యాలగూడలోని జ్యోతి హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్లో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్ అధ్యక్షతన జరిగిన 'విద్యా విధానం–శాస్త్రీయ దృక్పథం' సెమినార్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పైన అవగాహన కల్పించుటకు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.జన విజ్ఞాన వేదిక నల్గొండ జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా పాఠ్యాంశాల్లో మార్పు తేవాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51 ఏ హెచ్ ప్రకారం ప్రతి పౌరుడు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో జెవివి కొండల్ రెడ్డి సత్యనారాయణ రావు యుటిఎఫ్ నాయకులు బక్కా శ్రీనివాసాచారి బీసం రామయ్య, జ్వాల, బిక్షమయ్య గణేష్, శర్మ, కిరణ్మయి మధుసూదన్, నాయుడు, పి.శ్రీనివాస్, ప్రశాంత, సందీప్ శ్రీధర్, జానకిరాముల దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాలు









మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ధ్వజస్తంభం, నవగ్రహాలు, వీరభద్రు డు, పార్వతిదేవి, కాలబైరవుడు, జంట నాగుల విగ్రహాలకు వేద మంత్రాల తో అంగరంగ వైభవంగా నిర్వహించిన విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాలు, పూర్ణాహుతి ఆదివారం ముగిశాయి. నాలుగు రోజులుగా హోమాలు, వివిధ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంచర్ల యాదగిరి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కవిత లక్ష్మీ నర్సింహారెడ్డి, వేద పండితులు తంగిర్ల నరేందర్ శర్మ, వారణాసి సుబ్రహ్మణ్యం శర్మ, మహేష్ శర్మ,పారునంది హరి శర్మ, లక్ష్మీమూర్తి శర్మ,రామలింగం పంతులు, మాల ధారణ సభ్యులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్, పట్టూరి అంజయ్య, బయ్యని రాజు, ఉయ్యాల అంజయ్య, బుర్ర కృష్ణ, జుంజురీ భిక్షపతి, కోల శ్రీను, గుండు శ్రీను, మందుల సురేష్, వంగాల బాబు, కోల దినేష్, నర్సింహ రెడ్డి, బుర్ర యాదయ్య, అన్నెపునర్సింహ, పట్టూరి శివ, బైరు యకయ్య, గొడిశాల శ్రీను, శేఖర చారి, కోమటి మత్స్యగిరి, బద్దిశెట్టి సంతోష్, దంపతులు బద్దం అశోక్ రెడ్డి సింధూజా రెడ్డి, గుర్రం చైతన్య రెడ్డి జయస్వాతి, మెట్టు మంగేష్ నాగలక్ష్మి, సోలిపురం వెంకట్ రెడ్డి సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాగంటి గోపి మరణం బాధాకరం

## టిటిడిపి నాయకులు పోగుల సైదులు గౌడ్



మిర్యాలగూడ టౌన్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణం బాధాకరం అంటూ స్థానికంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే మాగంటి గోపీనాథ్ రాజకీయ ప్రస్థానం మొదలైంది. 1982లో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన 1985లో హైదరాబాద్ నగర తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారు. 2014లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యేగా వరుసగా మూడు సార్లు విజయం సాధించి తెలుగుదేశం పార్టీ నేర్పిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం నిజాయితీ లను ప్రమాణాలుగా భావించి నియోజకవర్గ అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసం కృషి చేశారన్నారు. అటువంటి క్రమశిక్షణ, నిబద్ధత, కలిగిన వివాదరహితుడు వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తునాన్నారు. మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయానికి పెద్దపీట

## – బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్




రాజపేట, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో రెండు ఎస్సీ వర్గానికి, ఒక బీసీ వర్గానికి ప్రాతినిధ్యం కలిపిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కులగణన జరిపి అసెంబ్లీ లో ఆమోదింప చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపడం విప్లవాత్మకమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోయే యాదాద్రి పాలకమండలిలో, యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్, రాష్ట్ర సమాచార కమిషనర్ తదితర నామినేటెడ్ పోస్టుల్లో బీసీల ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం బిసి రిజర్వేషన్లతో నిర్వహించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ఆలయంలో స్వాతి నక్షత్ర పూజలు

(మొదటిపేజీ తరువాయి)

నరసింహ నామ స్మరణతో గిరిప్రదక్షిణ మార్గం మారుమోగింది. భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో యాదాద్రి కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ చేశారు. నారసింహుని జన్మనక్షత్రం సందర్భంగా 108శత కలశాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి శత కలశాలలోని జలాలకు ప్రత్యేక పూజలు చేసి పాలు, పెరుగుతో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ నరసింహునికి అష్టోత్తర శత ఘటాభిషేకం ఆలయ అర్చకులు నిర్వహించారు. స్వామి వారి అష్టోత్తర శతఘటాభిషేకం పూజలో స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. యాదాద్రి ఆలయంతో పాటు అనుబంధ ఆలయంలో కూడా యధావిధిగా ఉత్సవాలు నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఈఓ డి.భాస్కర్ శర్మ, ఏఈవో రఘు, సిబ్బంది, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొని గిరిప్రదక్షిణ చేశారు.

# స్వర్ణగిరి శ్రీ స్వామివారికి ఘనంగా తిరువీధి ఉత్సవ సేవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు అనంతనామధేయుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి సహస్ర నామార్చన సేవను నిర్వహించారు. అనంతరం లక్ష్మి మంటపంలో లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సుదర్శన నరసింహ ఇష్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 10:30లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి, సువర్ణభరిత వజ్రాభరణాలతో, సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు ఆదిమధ్యాంత రహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలి

## ఏఐఎస్ఎఫ్ మునుగోడు మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలనీ ఏఐఎస్ఎఫ్ మునుగోడు మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య అనేది వ్యక్తి అభివృద్ధికి, సమాజ శ్రేయస్సుకు మూలస్తంభం లాంటిదన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి సమాన విద్యా అవకాశాలు లభించాలి అనే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు నెలకొల్పబడ్డాయన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడం, మౌలిక వసతుల లోపం, ఉపాధ్యాయుల కొరత వంటి సమస్యలు ఈ పాఠశాలల ప్రభావాన్ని తగ్గిస్తున్నాయన్నారు. అందుకే, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం అనేది సమాజం ముందున్న అత్యవసర కర్తవ్యం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకే కాకుండా, దేశ భవిష్యత్తు పౌరులకు విద్య అందించే కేంద్రాలుగా ఉండాలనీ కోరారు. ఈ పాఠశాలల్లో తగిన మౌలిక వసతుల కొరత, శిక్షణలేమి, ఆకర్షణలేని బోధనా పద్ధతులు విద్యార్థుల ఆసక్తిని తగ్గిస్తున్నాయన్నారు. కొన్ని చోట్ల తల్లిదండ్రులే తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపేందుకు ప్రాధాన్యత ఇస్తున్నారనీ తెలిపారు. దీన్ని మార్చాలంటే ప్రభుత్వ పాఠశాలలను నూతనంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవడం ద్వారా సమాజానికి అనేక ప్రయోజనాలు కలుగుతాయన్నారు.

# మాల్ టౌన్‌లో భారీ వర్షం...

## జలమయం అయిన మాల్ బస్టాండ్

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి కాక తీవ్ర అవస్థలు


చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో ఆదివారం భారీ వర్షం కురిసింది. మాల్ మార్కెట్లోకి మధ్యాహ్నం వ్యాపార నిమిత్తం వచ్చిన ప్రజలకు అదేవిధంగా వ్యాపారస్తులకు అకాల వర్షంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా మాల్ బస్టాండ్‌లో మాల్ మార్కెట్ మొత్తం డ్రైనేజీ నీరు వచ్చి చేరడంతో బస్సులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వెంటనే పూర్తి చేయాలని, బస్టాండ్ లోకి వచ్చే బురద నీరు పోవడానికి గతంలో గూణలు ఉండేవని, ఇటీవల ప్రహరీ కూడా ఏర్పాటు చేసిన కాంట్రాక్టర్ దాన్ని మూసి వేయడంతో వచ్చిన బురద నీరు బస్టాండ్ ఆవరణలోనే ఉంటుందని ,దీని వెంటనే అధికారులు కలగజేసుకొని డ్రైనేజీ నీరు బయటకు వెళ్లే ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు ఆర్టీసీ ప్రయాణికులు అధికారులను కోరారు. ప్రతిరోజు బస్టాండ్ అవరనలో పందుల గుంపు ఉంటుందని దీనివలన ప్రయాణికులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే అధికారులు కలుగజేసుకొని బస్టాండ్ ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలని వివిధ గ్రామాల ప్రజలు గ్రామస్తులు కోరారు. అదేవిధంగా మల్లేపల్లి బస్టాండ్ ఏ విధంగా అభివృద్ధి చేశారు. అదేవిధంగా మాల్ బస్టాండ్ పై అధికారులు శ్రద్ధ పెట్టాలని, బస్సులో రావడానికి, పోవడానికి రెండు దారులు ఏర్పాటు చేయాలని వివిధ గ్రామాల ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరారు.

# రిలే నిరాహార దీక్ష




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో మల్లాపురం గ్రామంలోని సర్వే నెంబర్ 64లో రూ.183 కోట్లతో మంజూరైన ప్రభుత్వ వైద్య కళాశాలను మల్లాపురంలోనే నిర్మించాలని కోరుతూ టిఆర్ఎస్ పార్టీ గ్రామ యువజన విభాగం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి గతంలో మాదిరిగానే మల్లాపురంలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తక్షణమే దీనిపై న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. తుది నిర్ణయం వచ్చే వరకు దీక్ష కొనసాగుతుందని తెలిపారు.

# నూతన ఎస్ఐగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల నూతన ఎస్ఐగా వాస ప్రవీణ్ కుమార్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఎస్ఐగా పనిచేసిన మహేంద్రనాథ్ బదిలీ పై వెళ్లడంతో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐకి సిబ్బంది ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# దేవాలయ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నల్లమోతు సిద్ధార్థ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం దుబ్బతండా గ్రామంలోని బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం 11వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ బృహత్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువనేత నల్లమోతు సిద్ధార్థ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భోగవిల్లి వెంకటరమణ చౌదరి, శ్రీరామ్, ధనావ దేవా, బాలునాయక్ ఎండీ షోయబ్ ఖాన్, గ్రామస్తులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు విమర్శలు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్టలో వారు కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినోత్సవం సందర్భంగా తుర్కపల్లి మండలం తిరుమలపురంలో పెద్ద ఎత్తున సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సభలో ఆలేరు నియోజకవర్గంలో సుమారు 1500 కోట్లతో ఏర్పాటు చేయనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం కావడంతో చూసి ఓర్వలేక మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాజీ డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డిలు విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ఎక్కడ కూడా అభివృద్ధి పనులు చేయలేదని నిధులు విడుదల చేయించలేదని అన్నారు. కేవలం అక్కడక్కడ శిలాఫలకాలు వేసి అభివృద్ధిని మరిచిపోయారని అన్నారు. గంధమల్ల ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయించింది తమ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యనని అన్నారు. గంధ మల్ల ప్రాజెక్టుకు నీళ్లు వస్తున్నది ఎస్సారెస్పీ ద్వారా మాత్రమేనని అన్నారు. అంతేకానీ కాళేశ్వరం ద్వారా కాదు అని హరీష్ రావే పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో చెప్పారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు బీర్లు ఐలయ్య హయాంలోనే జరుగుతున్నాయని అన్నారు. యాదగిరిగుట్టలో వేద పాఠశాల అదేవిధంగా నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, మున్సిపాలిటీలో సిసి రోడ్లు, వీధిలైట్లు, మురుగు కాలువలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని అన్నారు. కొలనుపాక కాల్వపల్లి బ్రిడ్జిని ఏర్పాటు చేయిస్తున్నది అని అన్నారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుంటే చూసి ఓర్వలేక తామే గత



ప్రభుత్వంలో అభివృద్ధి చేసినట్లు వారు గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. వారు అభివృద్ధి చేస్తే అందుకు సంబంధించిన ఆధారాలు చూపెట్టాలని అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నారని ఇందుకు సంబంధించిన జీవో కాపీలు తమ దగ్గర ఉన్నాయని అన్నారు. మెడికల్ కాలేజీని కచ్చితంగా తమ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్మించి తీరుతామని అన్నారు. అదేవిధంగా మూటకొండూర్ నూతన మండలంగా ఏర్పడిన తర్వాత అక్కడ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేయించిన ఘనత తమ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకే దక్కుతుందని అన్నారు. తమ ఎమ్మెల్యే గెలిచిన తర్వాత నియోజకవర్గంలో 120 చెరువులను గోదావరి జిల్లాలతో నింపారని అన్నారు. అదేవిధంగా 25 కోట్లతో పెద్ద ఎత్తున రోడ్లు వేయిస్తున్నారని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మందారపు భిక్షపతి, ఎరుకల హేమేంధర్ గౌడ్, రామచందర్, సయ్యద్ సలాం, బూడిద మధు, అయినాల మహేందర్ రెడ్డి, బుగ్గ ఆంజనేయులు, ఎర్రగుంట్ల శేఖర్, గుండు నరసింహ గౌడ్, బూడిద భాస్కర్, గుడ్ల నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మండలంలోని వటిమర్తి గ్రామంలో ఆదివారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వట్టిమర్తి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బడి బాట కార్యక్రమం డోర్ టూ డోర్ నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఇడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామంలో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల విద్యాధికారి పానుగోతు సైదానాయక్ పాల్గొని మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలకంటే, ప్రభుత్వ పాఠశాలలు మిన్న అని, ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు బోధన అనుభవాలు, వృత్తి నైపుణ్యాలు కలిగి, నాణ్యమైన విద్యను, ఆటపాటలతో, ప్రత్యక్ష అనుభవాలను కల్పిస్తూ సులభంగా అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధిస్తారని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా 3 నుండి 5 తరగతుల విద్యార్థులకు తెలు గు, ఆంగ్లం, గణితం నందు ప్రత్యేక శిక్షణ ఇవ్వబ డును అని తెలియజేశారు. ప్రభుత్వం 40 మంది విద్యార్థుల కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న చోట పాఠశాలకు 5 కంప్యూటర్లు, ఒక యూపీఎస్ తో కూడిన కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయను న్నారని, వట్టిమర్తి ప్రాధమిక పాఠశాలకు కంప్యూటర్ ల్యాబ్ వచ్చేవిధంగా కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి, ఉపాధ్యాయులు సరస్వతి, మౌనిక, సరిత, విమల, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదవిద్యార్థులకు సహాయం అందించేందుకు ప్రణాళికలు




నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : విద్యారంగంలో అవసరమైన మేరకు పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వికాసియన్స్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గంధం జానయ్యలు తెలిపారు. ఆది వారం వికాస్ జూనియర్ కళాశాల 1993-19 95 పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసు కన్న వికాసియన్స్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సొసైటీ ప్రారంభోత్సవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో సమాజ సేవకై ప్రతి సంవత్సరం మూడు నెలల కొకసారి ఒక ఆరోగ్య క్యాంపులు, నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నెలవారి సభ్యత్వ రుసుముతో నిధులను సమకూరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కోశాధికారి వెంగళ్‌రావు పాల్గొన్నారు.

# ఆలయంలో నిత్యారాధనలు

## క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : వరుస వేసవి సెలవులు కావడంతో ఆదివారం యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తుల రద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులు తీరారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 3 గంటలు, ప్రత్యేక దర్శనానికి దాదాపు గంటన్నర సమయం పడుతుంది. ఆలయంలో స్వామి వారి అభిషేక పూజల్లో, నిత్యకల్యాణంలో భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయశాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది.

# పోకల దేవదాసుకు శుభాకాంక్షలు తెలియజేసిన వేముల



చిట్యాల, మేజర్‌న్యూస్ : జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు జన్మదిన సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో ఆదివారం శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఈ కార్యక్రమంలో చిట్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు జడల చిన్న మల్లయ్య, ఎద్దులపురి కృష్ణ, బొబ్బలి రాంరెడ్డి, దేశపాక రాజేష్,ఫరీద్, కొల్లోజు వెంకటేశ్వర్లు, ఇమ్రాన్, చోళ్ళేటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మంకాల మల్లయ్యకు నివాళులు

చిట్యాల, మేజర్‌న్యూస్ : వెలిమినేడు గ్రామపంచాయతీ వర్కర్ మంకాల మల్లయ్య (54) అనారోగ్యం కూడా కారణంతోమృతి చెందడం పట్ల సిఐటీయు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వెలిమినేడు గ్రామంలోని మల్లయ్య ఇంటికి నగేష్ ఆదివారం నాడు గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటీయు), ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వెళ్లి మల్లయ్య మృతదేహం పై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. మల్లయ్యకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మల్లయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, నెలికంటి నర్సింహా, అరూరి శంభయ్య, మామిడి రాములు, మేడి యాదయ్య, గోలి సాయికిరణ్, కూనూరు గణేష్, యూనియన్ మండల నాయకులు మంకాల బాలమ్మ, సత్తమ్మ, మల్లమ్మ, లలిత, యాదయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

